జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం | 2 ఆగస్టు 2025 | పేజీలు : 10

## మాది ప్రజా ప్రభుత్వం... కచ్చితంగా న్యాయం చేస్తాం..!

2



# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

2లో



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజున మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## అందరికీ ఉపయుక్తంగా
# ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఉండాలి..!

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

5





## ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటి కలను నెరవేరుస్తాం

బాధితురాలి ఇంటికి వచ్చి వారితో మాట్లాడి ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే మందుల

2లో

# మాట నిలుపుకోని రేవంత్.... నిగ్గ దీయని కేసీఆర్...!

- పెరగని పెన్షన్లు... ఇబ్బందుల్లో లబ్ధిదారులు
- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ
- మిర్యాలగూడలో జిల్లాస్థాయి పెన్షనర్ల సదస్సు

3






3

## ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంతో బాలకార్మికులకు విముక్తి

జిల్లా ఎస్పీ
శరత్ చంద్ర పవర్

# అందరికీ ఉపయుక్తంగా ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఉండాలి..!

## - ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**మిర్యాలగూడ, ఆగస్టు 01,(ప్రజాజ్యోతి):**

యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ పరిధిలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ప్లాంటు ఉద్యోగులు సిబ్బందికే కాక చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ ఉపయుక్తంగా ఉండేలా నిర్మించాలన్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క. శుక్రవారం మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి టౌన్షిప్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి ప్లాంట్ సమీపంలో 55.33 ఎకరాలలో 971.98 కోట్ల వ్యయంతో అన్ని రకాల సౌకర్యాలతో టౌన్ షిప్ నిర్మాణం జరుగుతుందన్నారు. మొత్తం 2078 క్వార్టర్లు నిర్మాణంతోపాటు ఆసుపత్రి, పాఠశాల, స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్లబ్ హౌస్, సూపర్ మార్కెట్, కమ్యూనిటీ హాల్, మల్టీప్లెక్స్ స్టోర్ కాంప్లెక్స్ నిర్మాణాలు 30 నెలలు 2027 నవంబర్ 30 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో టౌన్షిప్ ఏర్పాటు జరుగుతుందన్నారు. కాగా ఇందులో నిర్మించే పాఠశాల, వైద్యశాలలు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో అత్యంత నాణ్యమైన



విద్యను వై టి పి ఎస్ అధికారులు,ఉద్యోగులు, సిబ్బందితోపాటు పరిసర గ్రామాల ప్రజలకు అవకాశం కల్పించాలన్నారు. అధునాతన వైద్యశాలలో ప్లాంట్ వారితోపాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక అంబులెన్స్లను ఏర్పాటు చేసి వారికి అవకాశం కల్పించాలన్నారు. నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ ప్రాంత సహజ వనరులను ఉపయోగించుకొని ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్ట్ ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉండాలనేదే తమ ప్రజా ప్రభుత్వ అభిమతం అని తేల్చి చెప్పారు.

# మాది ప్రజా ప్రభుత్వం... కచ్చితంగా న్యాయం చేస్తాం..!

## ఆగస్టు 15నాటికి వై టి పి ఎస్, పులిచింతల భూ నిర్వాసితులకు ఉద్యోగాలు

## - ఉపముఖ్యమంత్రి బట్టి

**మిర్యాలగూడ,ఆగస్టు 01,(ప్రజాజ్యోతి):**

ఆగస్టు 15 నాటికి యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్, పులిచింతల ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క. శుక్రవారం యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద టౌన్షిప్ కు శంకుస్థాపన చేస్తున్న సమయంలో దామరచర్ల మండలంలోని తాళ్ళ వీరప్పగూడెం, వీర్లపాలెం, నర్సాపురం తదితర గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు దశాబ్ద కాలం గడిచినా తమ సమస్య పరిష్కారం కావటం లేదంటూ మంత్రులకు తెలిపిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వై టి పి ఎస్ తోపాటు, పులిచింతల భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తామన్నారు. ఇప్పటికే అనేకమందికి పరిహారం అందజేశామని, ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం 114 మంది నిర్వాసితులకు వైటిపిఎస్ లో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హాయాంలో నిర్వాసితుల గోడు పట్టకపోయినప్పటికీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ఇక్కడి సమస్యను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారని, ఆగస్టు 15 నాటికి నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వై టి పి ఎస్ నిర్వాసితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## - భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**భువనగిరి, ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజున మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు.అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాల న్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకుఅవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి మెడిసిన్ బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. గత నెల, ఈ నెలలో ఎన్ని ఈ డిడి లు ఎన్ని అని అడిగారు ఈ ఆసుపత్రి లో ఎన్ని ప్రసవాలు జరిగాయని అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇక్కడ నుండి మన జిల్లా ఆసుపత్రి కి ఎన్ని కేసులు డెలివరీ కి పంపించారు అని అడిగి అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ అయినా గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ ఆసుపత్రి లో డాక్టర్స్, సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారు. వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

**వలిగొండ ఆగస్టు 1 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని లోతుకుంట లో గల ఆదర్శ పాఠశాల మరియు కళాశాల యందు 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు గల మిగిలిన ఖాళీలకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపల్ ను సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటి కలను నెరవేరుస్తాం

## ఏ ఒక్క ఆడబిడ్డ ఇళ్లు రాలేదని బాధపడొద్దు

**స్వతహాగ తుంగతుర్తి, ఆగస్టు 1, (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యమని, ఏ ఒక్క ఆడబిడ్డ ఇల్లు రాలేదని బాధపడవద్దని నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఎమ్మెల్యే మందుల సామెల్ స్పష్టం చేశారు. గురువారం సోషల్ మీడియాలో వచ్చిన నిరుపేద మహిళల ఇందిరమ్మ ఇల్లు గోడు కథనానికి స్పందించిన తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ మండల కేంద్రంలోని తూర్పు బజారులో నివసిస్తున్న పేద కుటుంబాన్ని శుక్రవారం సందర్శించి, కుటుంబాన్ని అక్కున చేర్చుకొని, వారి కష్టాలను తెలుసుకొని తక్షణమే స్థానిక ఎంపీడీవో కు ఇల్లు మంజూరు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. పేద మహిళ కుటుంబీకులైన గాదంగి ఉమా, రేణుక ,అనూష, మామిడి శ్రీను లకు ఇండ్లు మంజూరవడంతో ఆనందభాష్పాలతో ఎమ్మెల్యే కృతజ్ఞత తెలిపారు. కుటుంబీకులు వారి యొక్క దీన స్థితిని మొత్తం ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అవకాశాన్ని బట్టి అన్ని విధాల ఆదుకుంటానని, తెలిపారు. ప్రజల చేత ఎన్నికై ఎమ్మెల్యేగా మీ ముందుకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అర్హులైన పేద కుటుంబీకుల మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లపై అవకతవకలు జరిగితే సహించేది లేదని అన్నారు. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి రూపాయ పేదోడికి అందాల అన్నదే నా ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్,పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, వీరబోయిన గంగరాజు, బొంకూరి నాగయ్య,మంగళపల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్,గంజాయి, ఆన్ లైన్ బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలి...!

## –డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్, మల్లం మహేష్.



**మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 01,(ప్రజాజ్యోతి):**

డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ లకు యువత దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి నాయక్ మల్లం మహేష్ కోరారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త యువ చైతన్య సైకిల్ యాత్ర లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడమండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఆయా గ్రామాల ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో గంజాయి, మాదకద్రవ్యాలు, మద్యపానం వల్ల యువత చెడు వ్యసనాలబారినపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారనిఅన్నారు .గంజాయి నిర్మూలన ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గంలో పట్టిస్తుందని అన్నారు. వాటి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలు మరిచిపోయి,అనేక అఘాయిత్యాలకు పాల్పడుతూ తమ జీవితాలను,ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలుకల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తులోముంచుతున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయిని ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం కట్టుదిట్టంగా నిషేధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి యాడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది ఇప్పటివరకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించడం లేదు కేవలం కొన్ని లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని, నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా నిరుద్యోగ యువతను మత్తులో ఉండేలా పాలన సాగిస్తూ, తమ ఓటు బ్యాంకు రాజకీయాలకువాడుకుంటుందన్నారు. యువత సేడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. డి వై ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల మూలంగా లక్షల రూపాయలు అప్పుల పాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితిఉందన్నారు. కావున నేటి విద్యార్థులు యువత బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర సభ్యులు గుండాల నరేష్,కట్ట లింగస్వామి,వడ్డగాని మహేష్,గద్దపాటి సుధాకర్, పోకల శశిధర్,రాజేష్,సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి:డిపిఓ యాదగిరి.



**నడిగూడెం ,ఆగస్టు 01 ,ప్రజా జ్యోతి:**

నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించాలని డిపిఓ యాదయ్య తెలిపారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ స్థలాల్లో, ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏపీఓ రవీందర్ నాయక్, ఎంపీఓ విజయ్ కుమారి, ఈసి శ్రీనివాస్, టిఏ సురేష్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# మాట నిలుపుకోని రేవంత్.... నిగ్గ దీయని కేసీఆర్...!

**పెరగని పెన్షన్లు... ఇబ్బందుల్లో లబ్ధిదారులు**

**– పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**మిర్యాలగూడలో జిల్లాస్థాయి పెన్షనర్ల సదస్సు**

**మిర్యాలగూడ,ఆగస్టు01,( ప్రజాజ్యోతి):**

అధికారంలోకి రాగానే దివ్యాంగుల,చేయూత పెన్షన్లు పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని.... ప్రతిపక్షంలో ఉండి నిగ్గదీయాల్సిన కేసీఆర్ పట్టించుకోకపోవడంతో... పెన్షన్ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. మిర్యాలగూడ శ్రీ ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి దివ్యాంగుల, చేయూత పెన్షనర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ప్రచారంలో అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ. 6,000లు, వృద్ధులకు రూ. 4,000లు పెన్షన్ పెంచి ఇస్తామని పిసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి చెప్పగా,అదే సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసిఆర్ కూడా అదే స్థాయిలో పెన్షన్ ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా పెంచుతామని చెప్పిన రేవంత్ పెంచక పోగా, ఎన్నికలలో హామీ ఇచ్చిన కెసిఆర్ ప్రతిపక్షంలో ఉండి అడగలేక పోతున్నారని ఆరోపించారు. రేవంత్ బంగ్లాలో పుట్టగా, కెసిఆర్ గఢీ లో పుట్టిన వారని వారికి పేదల బాధలు ఎలా తెలుస్తాయని ఏద్దేవా చేశారు. తాను రిక్షా, ఆటో రిక్షా నడిపి పేదింటి పుట్టి బాధలు, బతుకులు తెలిసిన వాడినని ఆయన అన్నారు. చేయూత, వికలాంగుల పెన్షన్ పొందే వారు పేదలే ఉన్నారని వారి కోసం ఉద్యమించా లని రాష్ట్ర వ్యాప్తంగా తిరిగానని ఆయన తెలిపారు. పక్కనున్న తెలుగు రాష్ట్రంలో పెన్షన్లు పెంచాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబును తాను ఎన్నికల ముందు కోరగా ఆయన గెలిచిన అనంతరం మే నెలలో పెంచుతానని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టని నాటి నుండి అమలు చేస్తున్నారని సిఎం అంటే అలా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ల పెంపు కోసం మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పర్యటన అనంతరం హైదరాబాద్ లో భారీ ఎత్తున సభ నిర్వహించి ప్రభుత్వానికి డిమాండ్ చేద్దామన్నారు. సమావేశంలోఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు దైద సత్యం, వికలాంగుల హక్కుల పోరాట సమితి సమన్వయ కర్త జానకి రామయ్య, జాతీయ వైస్ చైర్మన్ అందే రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం, నాయకులు ఎండి.అహ్మద్ ఖాన్, రాష్ట్ర, జిల్లా, పట్టణ అధ్యక్షులు గీద్దే రమేష్, వెంకన్నయాదవ్, నాగరాజు, చైతన్య రెడ్డిలు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంతో బాలకార్మికులకు విముక్తి

**ఒక్క జులై నెలలోనే 90 కేసులలో 106 మందిబాల కార్మికులను రెస్క్యూ చేసి తల్లిదండ్రులకు అప్పగింత**

**బాల కార్మికుల చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవు ఎస్పీ**

**జిల్లాలో బాలల హక్కులను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**నల్లగొండ ఆగస్టు 1(ప్రజా జ్యోతి)**

పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయి పోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేశారు నల్లగొండ జిల్లా పోలీసులు. ఒక్కరుకాదు, ఇద్దరుకాదు ఏకంగా 106 మంది పసిపిల్లల భవి తవ్యం అంధకారంలో మునిగిపో కుండా సరికొత్త జీవితాలు అందించారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిన మైనర్లను, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని,ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్న విషయం అందరికీ తెలిసిందే. నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్ లలో ఎస్పీ శరత్ చం ద్ర పవార్ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపా ర్ట్మెంట్, ఎడ్యుకేషన్ , జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమ న్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 90 కేసుల్లో 10 6 మంది పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది. వీరిలో 94 మంది బాలలు 12 మం ది బాలికలు వీరంతా ఎక్కువగా ఇ తర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా,యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం. బాలకార్మికులతో పనులపై కఠిన చర్యలు తప్పవు అని ఎస్పీ తెలిపారు. నల్లగొండ జిల్లా లో బాలల హక్కులను కాపాడాల్సి న బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కో సం బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను,బాల కార్మికులను చూసినప్పు డు, డయల్– 100 లేదా 1098 లే దా స్థానిక పోలీస్ వారికి సమాచా రం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజ లకు సూచించారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**హాలియా,ఆగస్టు1(ప్రజా జ్యోతి)**



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుమతితో సాంస్కృతిక కళాకారుల బృందం గ్రామీణ ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండడానికి చేతులు నిత్యం శుభ్రంగా కడుక్కోవడం ముఖ్యమని,వ్యాధులు సోకితే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత బస్సు, ఉచిత కరెంటు విద్యా వైద్యం పై వివరించారు.ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి రియాజ్,ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్,భీమన పాటి శివారెడ్డి, నర్సింగ్ నాగయ్య,సాంస్కృతిక బృందం సభ్యులు బందెల మల్లిక, బచ్చలకూరి శ్రీనివాస్,కత్తుల శంకర్,నాగిళ్ళ కొండలు,మొగుదాల సైదమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నాం**

**అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాది...**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే ఏకైక లక్ష్యం...**

**వెలుగు పల్లిలో నూతన అంగన్వాడి భవనం, గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సామెల్**

**తుంగతుర్తి, ఆగస్టు 1,(ప్రజా జ్యోతి):**

పల్లెలోని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం రూ .20 లక్షలు, అంగన్వాడి భవనం రూ.12 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ...గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాల్లో నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనులు పనులు పారదర్శకంగా, నాణ్యతతో చేయాలన్నదే నా స్పష్టమైన ఆదేశం అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ తీసుకెళ్లే బాధ్యతను నేను గౌరవంగా తీసుకుంటున్నన్నారు. ప్రజల సహకారం కీలకం అని అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం అన్నారు.మీ ఆశీర్వాదం, మీ సహకారమే నాకు బలంగా నిలుస్తుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలో మునుపెన్నడూ లేని విదంగా తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని,కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపించడం లేదని ఎద్దేవ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఒక్కో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, సంక్షేమ పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు.గ్రామంలోని అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తానన్నారు. మండల వ్యాప్తంగా తర్వలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్,సిడిపిఓ శ్రీజ,పంచాయతీరాజ్ డిఈ లింగా నాయక్, ఏఈ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం వెంకన్న, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద బోయిన అజయ్, కలకోట్ల మల్లేష్,దాసరి శ్రీను, కొండ రాజు, వీరబోయిన గంగరాజు, రాములు నాయక్,మంగళపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు స్వయం ఉత్పత్తులతో వృద్ధి చెందాలి

**- మున్సిపల్ కమిషనర్ డి.అంజన్ రెడ్డి**

**స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్**



**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి)**

మహిళలు స్వయం ఉపాధి ఉత్పత్తులతో వృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ డి.అంజన్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘం ప్రాంగణంలో 100 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఆర్పీలతో మహిళా సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ డి.అంజన్ రెడ్డి విచ్చేసి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ మహిళలు ఇలా స్వయంగా ఉత్పత్తులు తయారు చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజేష్, ఎస్.రమేష్ బాబు - పీడీ, మెప్మా, జూ.అసిస్టెంట్లు, వార్డు అధికారులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**వలిగొండ ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని నెమలికల్వ గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వంగాల లక్షమ్మ కి 48,000/- రూపాయలు, పీటల కనకలక్ష్మి కి 31,000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండే శ్రీధర్, మరియు వంగాల ఐలేష్ ,వంగాల ఆంజనేయులు ,వంగాల కిషన్ ,వంగాల హరికృష్ణ, మచ్చి,శంకర్,గడ్డం వెంకటేష్,సుంకరి నాగరాజు ,మొర్రి నరేష్,మొర్రి బాలాజీ,పిట్ల ఐలేష్,పిట్టల రాజు,బందెల రాజయ్య,బందెల రాజుకుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థి ఉన్నతంగా ఎదగాలంటే మాతృభాష కీలకం

**నాంపల్లి,ఆగస్టు,01(ప్రజా జ్యోతి):**



పాఠశాల దశలో విద్యార్థిని ఉన్నతిగా తీర్చిదిద్దడానికి కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతావని ముష్టిపల్లి హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి, గట్టుప్పల మండలాల పరిధిలోని తెలుగు టీచర్స్ కాంప్లెక్స్ స్థాయి సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడినారు. విద్యార్థి ఉన్నతంగా ఎదగాలంటే మాతృభాషతోనే మొదలవుతుందని అందుకు తెలుగు ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. బోధనా విధానంలో మెలుకువలు నైపుణ్యాన్ని పెంపొందించుకునే విధంగా కాంప్లెక్స్ సమావేశాలు పనిచేయాలని, విద్యా విధానంలో మార్పుల కనుగుణంగా వస్తున్న టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి, ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజున భువనగిరి మండలం కూనూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏ ఏ దశలో ఉన్నాయ అని ఎంపిడిఓ ని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనుల జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి ఉపయోగించే ఇసుక, ఇటుక లని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణాల లబ్ధిదారులకు ఇసుక,సిమెంట్, స్టీల్,ఇటుక వంటివి రేట్లు మాట్లాడి తక్కువ ధరలకే ఇప్పిస్తున్నారని అని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ 35 లిఫ్టు కు నీటిని విడుదల చేస్తున్న చైర్మన్.



**నడిగూడెం, ఆగస్టు 01, ప్రజా జ్యోతి:**

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగునీటి విడుదల చేయటంతో నడిగూడెం మండలంలోని ఎల్ 35 లిఫ్టు పరిధిలో పంటల సాగు నిమిత్తం శుక్రవారం లిఫ్ట్ చైర్మన్ మండవ అంతయ్య ఆయకట్టు రైతులతో కలిసి నీటిని విడుదల చేశారు.నీటి విడుదలతో నారాయణపురం, కరివిరాల, బృందావనపురం గ్రామాల్లోని ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ సోషల్ మీడియ కోఆర్డినేటర్ నాగిరెడ్డి వెంకటరెడ్డి, లైన్ మెన్ ఎల్లయ్య, రైతులు వీరబాబు, మండవ వీరబాబు, రాంబాబు, మర్రి సతీష్ పాల్గొన్నారు.

# అతివృష్టి... అనావృష్టి

## దేశంలో పలుచోట్ల వర్ష బీభత్సాలు

## యాదాద్రి భువనగిరి జిల్లాలో సాధారణ వర్షపాతమే

## భువనగిరి, గుండాల మండలాలలో లోటు వర్షపాతం

## సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, తుర్కపల్లి మండలాలలో కొంత మెరుగు

## మూసి పరివాహకంలోనే వరి సాగు, ఇతర చోట్ల ఆరుతడి పంటలే దిక్కు

## మూడేళ్లుగా నిండని..సంస్థాన్ నారాయణపురం మండలం చెరువులు



**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 01, (ప్రజాజ్యోతి) : వాతావరణ పరిస్థితుల కారణంగా దేశవ్యాప్తంగా గత రెండు, మూడు నెలలుగా అనేక చోట్ల వర్షాలు బీభత్సం సృష్టించాయి. ప్రధానమైన ప్రాజెక్టులలో జలకళ ఉట్టిపడుతుంది. నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి పెద్ద ప్రాజెక్టుల నుంచి నీటిని కిందికి వదులుతున్నారు. కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం సాధారణ వర్షపాతమే కురిసింది. జిల్లాలోని 17 మండలాలలోని చెరువులలో అధిక శాతం నీరు లేక వెలవెల పోతున్నాయి. ఈ సంవత్సరం జూన్, జూలై రెండు నెలలలో కురిసిన అకాల వర్షాలతో ఒక్క చెరువులోకి చుక్కనీరు చేరలేదు. హైదరాబాద్ తో పాటు పలు పట్టణాలు ప్రాంతాలలో అతివృష్టి తో కుండపోత వర్షాలు కురిసాయి. పలు ప్రాంతాలు నీట మునిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంటలు సైతం మునిగిపోయి రైతులు నష్టపోయారు. కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాలకు గాను భువనగిరి, గుండాల మండలాలలో లోటు వర్షపాతం కావడం విశేషం. ఈ రెండు మండలాలలో రెండు నెలల్లో 250 మిల్లీమీటర్ల కు పైగా వర్షాలు కురవాల్సి ఉండగా 34 శాతం లోటు వర్షపాతం నమోదయింది. అలాగే సంస్థాన్ నారాయణపురం మండలంలో 103 శాతం, చౌటుప్పల్ మండలం లో 71 శాతం, తుర్కపల్లి మండలంలో 31 శాతం సాధారణము కంటే ఎక్కువ వర్షపాతం కురిసింది. మిగిలిన 12 మండలాలలో సాధారణ వర్షపాతం నమోదైంది. కానీ ఈ వర్షాలకు జిల్లాలోని అనేక చెరువులలో చుక్కనీరు చేరకపోవడం వల్ల రైతులు నిరాశకు గురవుతున్నారు. మూసి పరివాహక ప్రాంతాలు తప్ప మిగిలిన ప్రాంతాలలో సరైన వర్షాలు కురవనందున ఆరుతడి పంటలకు మాత్రమే పరిమితమైనట్లు రైతులు వివరిస్తున్నారు. గత మూడేళ్లుగా చెరువులు నిండక జనవరి నెల నుంచి భూగర్భ జలాలు పడిపోయి పలు గ్రామాలలో వరి పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం కూడా వర్షాకాలం ప్రారంభమైనా చెరువులు నిండక బోరుబావులలో నీరు ఇంకా చేరడం లేదు. దీనితో అనేక ప్రాంతాలలో ఆరుతడి పంటలైన పత్తి, కంది, పెసర, జొన్న, కూరగాయల పంటలు మాత్రమే రైతులు సాగు చేస్తున్నారు.

### సంస్థాన్ నారాయణపురం మండలంలో మూడేళ్లుగా నిండని చెరువులు

సరైన వర్షాలు కురియక పోవడంతో గత మూడు సంవత్సరాలుగా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చెరువులు నీరు లేక వెలవెలబోతున్నాయి. ఈ సంవత్సరం కూడా చెరువులు నిండక పోతే భూగర్భ జలాలు పడిపోయి వరి పంటలు వేయడం మరింతగా తగ్గిపోయే పరిస్థితులు ఏర్పడనున్నాయి. గత రెండు నెలలుగా కురిసిన వర్షాలకు జిల్లాలోనే ఎక్కువ వర్షపాతం సంస్థాన్ నారాయణపురం మండలంలో కురిసినట్లుగా నమోదయింది. మండలంలో జూన్, జూలై నెలలలో సాధారణంగా 143 మిల్లీమీటర్లు కురవాల్సిన వర్షానికి గాను 290 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. 157 మిల్లీమీటర్లు అంటే 103 శాతం అధికంగా వర్షం కురిసింది. కానీ ఈ వర్షానికి ఒకటి రెండు చిన్న కుంటలలోకి తప్ప మిగిలిన చెరువులోకి చుక్కనీరు చేరలేదు. కేవలం వర్షాధార పంటలకు మాత్రమే వర్షం పనిచేస్తుందని రైతులు వివరిస్తున్నారు. చెరువుల్లోకి నీరు పూర్తి స్థాయిలో చేరితేనే బోరుబావులలోకి నీరు చేరి భూగర్భ జలాలు పైకి వస్తాయని అప్పుడే వరి పంటలు వేయడానికి అనువుగా ఉంటాయని రైతులు వివరిస్తున్నారు. గత సంవత్సరం మండలంలో 26 వేల ఎకరాలలో పత్తి, 6300 ఎకరాలలో వరి, 380 ఎకరాల్లో జొన్న, 50 ఎకరాలలో కంది పెసర, మరో 30 ఎకరాలలో కూరగాయల సాగును చేపట్టారు. ఈ సంవత్సరం వరి పంట సగానికి సగం తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రెండు మూడు నెలలలో భారీ వర్షాలు కురిసి చెరువుల్లోకి నీరు చేరితేనే వరి పంట సాగుకు వీలు కలుగుతుందని లేదంటే పశువులకు తాగునీరు లభించని పరిస్థితిలు ఏర్పడతాయని రైతులు వాపోతున్నారు.

# బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ కుమారుడు ఆత్మహత్య

## నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శ, ప్రగాఢ సానుభూతి

**నల్లగొండ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి )**



బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ కుమారుడు రావెళ్ళ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని మరణించడంతో శుక్రవారం వారి కుటుంబ సభ్యులను, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శించారు.కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండవలసిందిగా కుటుంబ సభ్యులను కోరారు. పరమర్శించిన వారిలో నల్గొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు రెగట్టే మహేందర్ రెడ్డి, రాజు, ప్రసాద్ తదితరులు వెంట ఉన్నారు.



# నిరుపేదలకు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే....ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.....

**మోతె ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి ):**




నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్,కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...గడచిన దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిరుపేదలకు అందవలసిన ముఖ్యమైన ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పూర్తిగా నిర్లక్ష్యం చేసి నిరుపేదల సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. మన ప్రభుత్వం వచ్చాక పేదలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు , రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మంత్రులు అందరూ కలిసి పేదల సంక్షేమంలో ముందు వరుసలో ఉండే పథకాలైన ఇందిరఇండ్లు ,తెల్ల రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి .నేడు రాష్ట్రమంతటా అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనకు ఇదొక నిదర్శనం అని అన్నారు. ఇవేగాక రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలు కానీ రైతు భరోసా కాని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. మోతే మండల వ్యాప్తంగా ఉన్నటువంటి 28 రేషన్ షాపులకు గాను 274 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఈరోజు మన ప్రభుత్వ హయాంలో ఇవ్వడం గర్వకారణంగా ఉందని రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డు పొందవలెనని తెలిపారు.

# బీసీల రిజర్వేషన్ కొరకు కాంగ్రెస్....బిజెపిలు సమన్వయంతో ఉండాలి

## బీసీ నేత ధనుంజయ నాయుడు ఉద్ఘాటన



**నేరేడుచర్ల ఆగస్టు 1(ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు మరియు చట్టసభల్లో 50% సాధించేంతవరకు దేశంలోని రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు సమన్వయంతో ఉండాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు పిలుపు నిచ్చారు శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సత్రంలో జరిగిన బీసీ జేఏసీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... బీసీ రిజర్వేషన్ పట్ల రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణలోని అన్ని రాజకీయ పక్షాలు జేఏసీగా ఏర్పాటు చేసుకొని సకల జనుల సమ్మె ద్వారా ప్రపంచానికి ఉద్యమ ధాటిని చవిచూపించి, తెలంగాణ సాధించుకున్నామని ఆ సందర్భంలో కాంగ్రెస్ మరియు బిజెపి సమన్వయంతోపని చేయడం ద్వారానే తెలంగాణ సిద్ధించిన విషయాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలని గుర్తు చేశారు . కార్యక్రమంలో బొడ్డుపల్లి సుందరయ్య,సరికొప్పుల నాగేశ్వరరావు, గుర్రం మార్కండేయ కీత భద్రయ్య, సులువ యాదగిరి ఆకారపు వెంకటేశ్వర్లు బాల వెంకటేశ్వర్లు అంబటి నాగేశ్వరరావు చిలకరాజు శ్రీను కొమర్రాజు వెంకట్ ముత్యాల భాస్కర్ పర్వత%శీ% నాగేశ్వరరావు, తమ్మిశెట్టి రాజేశ్ గోపిశెట్టి సతీష్, బుడిగె చంద్రయ్య కొప్పు సోమేశ్వర్ సురోజు వెంకటేశ్వర్లు లంకలపల్లి శంకరాచారి ఆవుల కోటి కాలం సైదులు గంగాపురం తులసి బోనగిరి నాగమ్మ చిలకరాజు చంటి పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



**వలిగొండ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని దుపెల్లి గ్రామంలో శుక్రవారం వలిగొండ శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ, హైదరాబాద్ (శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్), మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ ద్వారా ప్రాథమిక ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో దాదాపు 50 మంది కంటి పరీక్షలు చేసుకున్నారు, అందులో 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నాయని వైద్యులు తెలిపారు.

# స్కూళ్లలో నాణ్యమైన భోజనం పరిసరాల పరిశుభ్రత పాటించాలి...!

## - మండల ప్రత్యేక అధికారి పత్యానాయక్





**దామరచర్ల, ఆగస్టు 01, (ప్రజాజ్యోతి):**

పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత,మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండ్రపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బొత్తల పాలెం లోని తెలంగాణ మోడల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాల పరిశుభ్రత మధ్యాహ్న భోజన నాణ్యతలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికల హాస్టల్ నందు స్టాక్ రిజిస్టర్ ను చూసి నిలువలను పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలు విద్యార్థులకు అందాలని,లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొండ్రపుల్ గ్రామపంచాయతీలోని మురికి కాలువలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు బాలు,నరహరి పంచాయతీ కార్యదర్శి శారద ఉన్నారు.

# నాంపల్లి ఏపిఎం గా శోభారాణి బాధ్యతలు స్వీకరణ

**నాంపల్లి,ఆగస్టు, 01(ప్రజా జ్యోతి):**

నాంపల్లి మండల ఏపిఎం గా శోభారాణి శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీఎం సూర్యపేట జిల్లా డిఆర్డిఓ కార్యాలయానికి బదిలీ అయిన నేపథ్యంలో ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లా నుంచి నాంపల్లి మండలానికి ఏపీఎంగా శోభారాణి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శోభారాణి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలకు ఎప్పటికప్పుడు తెలియపరుస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. మహిళా సంఘాలలో నగదు రికవరీ పై దృష్టి సారిస్తానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ నాగమణి, సత్యం, శ్రీశైలం, సావిత్రి, పద్మ, గీత పాల్గొని అభినందనలు తెలిపారు.



# బదిలీపై వెళ్తున్న (ఏపిఎం) ని సన్మానించిన (వీఓఏ) లు

**చింతపల్లి ఆగస్టు 01 (ప్రజాజ్యోతి)**



చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఏపిఎం విజయలక్ష్మిని ఆ కార్యాలయం సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు.గత పది సంవత్సరానుండి ఇదే వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మండలం ఉన్న ప్రతి గ్రామంలో మహిళాను చైతన్య పరుస్తూ మహిళా పొదుపు సంఘాలను ఏర్పాటు చేసే విధంగా నిరంతరం శ్రమించారు.ఇలా ఏర్పాటు అయినా పేద మహిళలకు బ్యాంకుల నుండి రుణాలు ఇప్పిస్తూ మహిళల అభివృద్ధికి దాహెూద పడ్డారు.ఇప్పటివరకు మండలంలోని దాదాపు 1050 సంఘాలను ఏర్పాటు చేసి సంఘంలో ఉన్న ప్రతి మహిళకు రుణాలు ఇప్పించి తిరిగి బ్యాంకులకు చెల్లించే విదంగా వీవోఏ లతో నిత్యం సమాచారం ఇస్తూ సంఘాలు ముందుకు తీసుకెళ్లావారు.వెలుగు కార్యాలయంలో నూతనంగా విఓఏగా జాయిన్ అయినా ప్రతి ఒక్కరికి ఓర్పు సహనంతో వారికి పని నేర్పించారు.తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఏపిఎం కృతజ్ఞతలు తెలిపారు.దేవరకొండ మండలానికి బదిలీపై వెళ్తున్న ఏపిఎం విజయలక్ష్మిని సీసీలు వీవోఓ లు ఘనంగా సన్మానించారు.సాగర్ తిరుమలగిరి మండలం వెలుగు కార్యాలయం నుడి చింతపల్లి ఏపీఎం గా నర్సింహా బాధ్యతలు చేపట్టారు.

# ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

నిడమనూరు,ఆగష్టు 01 (ప్రజాజ్యోతి):నిడమానూరు ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి. నిర్మల తెలిపారు. ఈసందర్భంగా ఆదర్శ ప్రినిపాల్ నిర్మల మాట్లాడుతూ నిడమనూరు ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మిగిలిన సీట్లు చేరాలని అనుకునేవారు చేరాలని సూచించారు.6వతరగతిలో 34 సీట్లు,7వ తరగతిలో 05సీట్లు,8వ తరగతిలో14సీట్లు,9వ తరగతిలో 17సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 12సీట్లు,ఎంపిసిలో 03సీట్లు,బైపిసిలో 05 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

# ఒక్క కుమ్మరి కూడా ఎమ్మెల్యేగా ఎదగలేదు

### కుమ్మర్లు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి

### కుమ్మర్లను బిసి ఏలో చేర్చాలి

### కుమ్మర్లకు అన్ని రంగాల్లో అవకాశం దక్కాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కుమ్మర్లకు అన్ని పార్టీలు అవకాశాలు ఇవ్వాలి

### శాలివాహన కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్



**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 01, (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో ఒక్క కుమ్మరి కులస్తుడు కూడా ఎమ్మెల్యే స్థాయికి ఎదగలేదని కుమ్మరి శాలివాహన సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. కుమ్మర్లకు అన్ని పార్టీలు రాజకీయంగా అవకాశాలు కల్పించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శాలివాహన సంఘంలో శుక్రవారం మండల కుమ్మర సంఘం సమావేశం జరిగింది. అంతకు ముందు కవయిత్రి మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కుమ్మర్లు రాష్ట్రంలో రాజకీయంగా ఆర్థికంగా అత్యంత వెనుకబడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కుమ్మరి కులస్తులను బిసి బి నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు. అప్పుడే రాజకీయంగా విద్యా ఉద్యోగ పరంగా కుమర్లకు అవకాశాలు లభిస్తాయన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్కరు కూడా కుమ్మరి కులం నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వంటి పదవులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా రాజకీయంగా ఎదిగితేనే మిగతా రంగాలలో అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను కుమ్మరి కులస్తులను పూజారులుగా నియమించాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు దాటిన కుమ్మర్లకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కుమ్మరి కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు అవకాశాలు కల్పించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సమావేశంలో కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, స్థానిక కుమ్మర సంఘం అధ్యక్షుడు చిలివేరు నరసింహ, ప్రధాన కార్యదర్శి చెలివేరు వెంకటేశం, నాయకులు ఓరుగంటి గోపాల్, తాడూరి పరమేష్, చిలువేరు అంజయ్య, తాడూరి అంజనేయులు, తెలంగాణ బిక్షం, చిలువేరు నారాయణ, చిలువేరు వెంకటేశం, మురుదొడ్డి శ్రీను, కొల్లూరి నవీన్, చిలువేరు శంకర్, చిలువేరు జంగయ్య, రమేష్, బిక్షమయ్య, మంచాల యాదయ్య, చిలువేరు శ్రీశైలం, కృష్ణయ్య, బొడ్డుపల్లి లక్ష్మయ్య, గుడిపల్లి సత్యనారాయణ, చిలువేరు లింగయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుమ్మర శాలివాహన సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా చిలివేరి శంకర్, కో కన్వీనర్లుగా చిలువేరు సైదులు, ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుదొడ్డి శ్రీనివాసులు, చిలువేరు యాదయ్య, గుడిపల్లి సత్యనారాయణ, చిలివేరు చిన్న సోమయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెత్త కుప్పలు

### పర్యవేక్షణ లేని ఎం ఈ ఓ



**పెన్ పహాడ్ ఆగస్టు1(ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి మండల విద్యాధికారి పర్యవేక్షణ లేకపోవడంతో పాఠశాలలు ఇలా తయారయ్యాయని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే లింగాల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ముందు చెత్త కుప్పలు ఉండటం వలన దుర్గంధమైన వాసన వస్తుందని, ఈ చెత్త కుప్పల వలన దోమలు విపరీతంగా ఉండి విద్యార్థులను కుట్టే అవకాశం ఉన్నదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు, తెలిపినారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు చెపుతున్నప్పటికీ పాఠశాల ముందు చెత్త కుప్పలు ఏమిటని ప్రజలు ఆరోపిస్తున్నారు. ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో వర్షం వస్తే పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండి పిల్లలు బడిలోకి పోవటానికి ఇబ్బంది పడుతున్నారని గ్రామ ప్రజలు తెలిపినారు. మండల విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలా జరుగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు లింగాల ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న చెత్తకుప్పలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పెన్ పహాడ్ ఏపీఎం గా దాసరి అంజయ్య

**పెన్ పహాడ్ ఆగస్టు1(ప్రజా జ్యోతి):**

పెన్ పహాడ్ మండల ఏపీఎం గా బాధ్యతలు స్వీకరించి న దాసరి అంజయ్య వీరు భువనగిరి లో విధులు నిర్వహిస్తూ బదిలీపై పెన్ పహాడ్ ఏపీఎం గా వచ్చారు. గతంలో ఏపీఎంగా విధులు నిర్వహించిన ధారావత్ అజయ్ నాయక్ బదిలీపై గరిడేపల్లి మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా



నూతనంగా ఏపిఎం అంజయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో పొదుపు సంఘాల మహిళలను,మహిళ సంఘం అధ్యక్షులను, వి వి కే లు, సీసీల అందరికి అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ పద్మ, సిసి శైలజ , సిసి గూగులోతు నాగయ్య, స్వరూప, మరియు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

# సాగర్ కెనరా బ్యాంకు ను తరలించొద్దు..బ్యాంకు ఖాతాదారులు

**నాగార్జునసాగర్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో ఉన్న కెనరా బ్యాంకును సాగర్ నుంచి తరలించవద్దని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు. శుక్రవారం ఖాతాదారులు మాట్లాడారు గత కొన్ని దశాబ్దాలుగా నాగార్జునసాగర్ హిల్ కాలనిలో సాగర్ ప్రజలకే కాకుండా సాగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల,తండాల రైతులకు సేవలు అందించిన కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియా కు తరలించే యోజనలో యాజమాన్యం ఉన్నట్లు తెలుస్తోంది,నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో కూడా తెలియచేస్తూ ప్రస్తుతము కెనరా బ్యాంకు ఉన్న భవనాన్ని త్వరలోనే అప్పగిస్తామని తెలియజేసినట్లుగా తెలుస్తుంది. గత రెండు మూడు నెలల క్రితమే ఈ విషయం వెలుగులోకి వచ్చిన ఖాతాదారుల నుండి నిరసనలు రావడంతో ఆగిపోయింది. కాగా సాగర్ లోని కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియాలోకి తరలిస్తున్నట్టుగా బ్యాంకు బయట గోడలకు నోటీస్ బోర్డ్ ను అతికించారు. దీంతో బ్యాంకు వినియోగదారులు,ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలు చేయాలంటే సాగర్ నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాలియాకు వెళ్లాలా అని ఆందోళన చెందుతున్నారు. వేల మంది ఖాతాదారులు ఉన్న నాగార్జునసాగర్ కెనరా బ్యాంకు ను వేరే ప్రాంతానికి తరలించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ బ్యాంకులో చుట్టుపక్కల ప్రాంతాల రైతులు,సాగర్లోని ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాతాదారులుగా ఉండి సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకును తరలిస్తురని తెలుసుకొని ఆందోళన గురవుతున్నారు. సాగర్ నుండి కెనరా బ్యాంకును హాలియా కు తరలించడం కంటే హాలియా లోనే మరో కొత్త బ్రాంచ్ ని కెనరా బ్యాంక్ వారు ఏర్పాటు చేసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్న కెనరా బ్యాంకు ను సాగర్ నుంచి తరలించవద్దని స్థానిక ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని,ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు.



# పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహకారం

**పెన్ పహాడ్, ఆగస్టు1(ప్రజా జ్యోతి):**

పాడి రైతులకు పశువుల షెడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పాడి రైతన్నల అభ్యున్నతి కొరకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన పశువుల షెడ్ నిర్మాణంలో పాడి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. పశువులకు ఎండ వానలకు రక్షణ కల్పించడానికి ఇది చక్కని అవకాశంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద 85 వేల నుండి 90 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని . షెడ్ నిర్మాణంలో బేస్మెంట్, లింటెల్,రూప్ లెవెల్ స్థాయిలు ఉంటాయి. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈజీఎస్ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులకు అందజేస్తారు. కొన్నిచోట్ల పాడి రైతులు పెట్టుబడి పెట్టి షెడ్డు నిర్మించాలంటే ఆర్థిక స్థోమత లేక వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తుందని అన్నారు. పాడి రైతులకు జాబ్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా



కలిగి ఉండాలని ఐదు ఎకరాల కంటే తక్కువగా ఉన్న రైతులు అర్హులు. గ్రామపంచాయతీ నుండి అనుమతి పత్రం,పశు వైద్యాధికారి నుండి పశువులు కలిగి ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా కలిగి ఉండి. ధ్రువీకరణ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేసి రాయితీని పొందాలని ఆయన తెలిపినారు. రైతు సోదరులు పశువుల షెడ్ల నిర్మాణం సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## పీఎంసీ నిధులు వచ్చిన అభివృద్ధికి నోచుకోని ఆదర్శ పాఠశాల నాంపల్లిలో ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర



**నాంపల్లి,ఆగస్టు, 01(ప్రజా జ్యోతి):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శుక్రవారం నాంపల్లి కి చేరుకుంది. ఈ యాత్ర కు ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి యాత్ర కు ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నాంపల్లి ఆదర్శ పాఠశాలలో పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు సిలబస్ కోల్పోతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. నాంపల్లి ఆదర్శ విద్యార్థులకు పాఠాలు జరగకుండా విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందుకు సాగుతాయని ప్రశ్నించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు కూడా అందలేదని చెప్పారు. పాఠశాలలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వారానికి ఒక్క కోడి గుడ్డు మాత్రమే పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది. తరగతి గదులలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని పాఠశాలలకు పిఎంసి నిధులు గత మార్చి నెలలో విడుదల కావడం జరిగింది. అందులో భాగంగా నాంపల్లి ఆదర్శ పాఠశాలకు 16 లక్షల 4230 రూపాయలు రావడం జరిగింది. అయినా పాఠశాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ నాంపల్లి ఆదర్శ పాఠశాలను సందర్శించి ఇక్కడ జరిగిన అవినీతి అక్రమాలు చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వాన్ని మరియు జిల్లా విద్యాశాఖ అధికారుల మోసం చేస్తూ విద్యా వ్యవస్థ కి మచ్చ తెస్తున్న నాంపల్లి ఆదర్శ పాఠశాల పియంసి నిధులపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సందర్శించిన సైకిల్ యాత్ర డిమాండ్ చేస్తుంది. తక్షణమే పాఠశాల విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు అందించాలన్నారు.లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య, స్పందన, కోరే రమేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, వీరన్న, జగన్, జగదీష్,మణి, తదితరులు పాల్గొన్నారు.

# జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు



**గరిడేపల్లి,ఆగస్టు 01,(ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరూ ధన్ ఎకౌంట్ తీసుకోవాలని ఆర్ ఎం అనిల్ కుమార్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల శ్రీ అరబిందో పాఠశాలలో ఏఎంసిసి సూర్యాపేట మేనేజర్ ఎం.కె.సుకుమార్, గడ్డిపల్లి ఎస్బిఐ మేనేజర్ హరిప్రసాద్ ల ఆధ్వర్యంలో జరిగిన జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాలు తీసుకోవాలని, అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమా తో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా మంచిగా ఉండొచ్చని అన్నారు. అంతే కాకుండా ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు కట్టినట్లయితే ఆయా డబ్బు తన పై చదువులకు, వివాహ ఖర్చులకు సైతం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన స్కీమ్ క్రింద నామిని షేక్ సైదులు కి 2లక్షల భీమా చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎ.నాగేశ్వర్ రావు, ఎల్ డి ఎం వెంకట నాగప్రసాద్, సిఎంఎఫ్ఐ ప్రమోద్, ఎఫ్ఐ మూర్తి, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు,హుజూర్ నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ పల్లి శ్రవణ్ కుమార్,గోపి,రాంబాబు, కౌన్సిలర్స్ ప్రసన్న,అశోక్,వెంకట్, గడ్డిపల్లి ఎస్బిఐ సిఎస్పి శ్రీను,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి.కె రాజారెడ్డి ఉద్యోగ విరమణ సన్మానం

**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పోచంపల్లి పాఠశాలలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి.కె రాజారెడ్డి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సిరికొండ నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డి పాల్గొని. మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని కొన్ని వేలమందికి విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థుల జీవితాలకు చక్కటి భవిష్యత్ అందించే గొప్పవరం ఉపాధ్యాయులకే ఉన్నదని కొనియాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ప్రభాకర్, నాగ వర్ధన్ రెడ్డి, వివిధ సంఘాల రాష్ట్ర జిల్లా మండల అధ్యక్ష కార్యదర్శులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు బ్రహ్మాచారి అనిత,రేవతి,అలివేలు,సవిత, రమాదేవి, అంజయ్య, జానకి, రాములు, సోమిరెడ్డి, ఉపేందర్, కృష్ణ, విద్యార్థులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు.



# నిబద్ధతతో లక్ష్యసాధన సాధ్యం- వీరవెల్లి శ్రీలత



**గరిడేపల్లి,ఆగస్ట్ 1,(ప్రజా జ్యోతి):**

ఆధునిక సమాజంలో నేటి యువతకు నిబద్ధతతోనే లక్ష్యసాధన సాధ్యమవుతుందన్న విషయాన్ని గుర్తించాలని మోటివేషనల్ స్పీకర్, ఇన్పాక్ట్ నారీ సెల్ రీజనల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత పేర్కొన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయిన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత తమ లక్ష్యాలను సాధించాలంటే ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని దానిని క్రమశిక్షణతో అనుసరిస్తూ కష్టపడి చదవాలని సూచించారు. తాము ఎంచుకున్న ఉన్నతమైన మార్గంలో మంచి ఫలితాలను పొందాలంటే విద్యార్థి దశ నుంచి ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదవాలని తద్వారా లక్ష్యాలను సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు. యువత విద్యలో నైపుణ్యత తో పాటు సామాజిక అంశాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని సన్మార్గంలో నడిచి గొప్ప లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె కోరారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమ, సాధన అంశాలను అనుసరిస్తే యువత సమాజానికి మార్గదర్శకులు గా నిలుస్తారని ఆమె తెలిపారు. క్లబ్ అధ్యక్షులు లైన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయ బృందం, లైన్స్ క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, రామయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ మారయ్య కు వినతి పత్రం అందజేత

**నాగారం 01 ప్రజా జ్యోతి.**

సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రనికి ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ఇటీవల మంజూరు అయిన 24 ఇందిరమ్మ ఇండ్లకు అదనంగా మరొక 100 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలనీ కోరుతూ నాగారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ మారయ్యకి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ అర్హులైన పేదలకు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలి లేనిపక్షంలో ధర్నాలు ,రాస్తారోకోలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్క సైదులు బిఆర్ఎస్ నాయకులు కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, గంట నర్సయ్య, పానగంటి వెంకన్న ,కడారి లింగామల్లు, చిప్పలపల్లి యల్లయ్య, మధు, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ సందర్శికులకు పోలీస్ వారి విజ్ఞప్తి

**నాగార్జునసాగర్ ఆగస్టు 1( ప్రజా జ్యోతి)**



నాగార్జునసాగర్ ను సందర్శనకు వస్తున్న పర్యాటకులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి,కృష్ణానదిలో భారీగా వరద ప్రవాహం వస్తున్న నేపథ్యంలో నదిలో స్థానాలను నిషేధించడం జరిగింది నాగార్జున సాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ అన్నారు,శుక్రవారం సాగర్ సిఐ ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం సాగర్ ను సందర్శించేందుకు వస్తున్న పర్యాటక ులకు, వాహనాలను రోడ్లపై నిలపరాదు ,ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా,తమ వాహనాలను పోలీస్ వారు నిర్దేశించిన పార్కింగ్ స్థలంలో వాహనాలు నిల్పవలెను,

# బడిలో గ్రంథాలయ పుస్తకాలు చదివిద్దాం

### పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం

### విద్యార్థులు నిరంతరం చదవడంలో వాళ్లలో ప్రశ్నించే స్వభావం పెరుగుతుంది

### విశ్రాంతి ఉపాధ్యక్షులు కస్తూరి ప్రభాకర్



**నాగార్జునసాగర్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్,మరో గ్రంథాలయోద్యమ ప్రచారకులు నిర్వహించిన విశ్రాంత ఉపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్, శుక్రవారం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానవిక సాహిత్య సాంస్కృతిక విలువల్ని పుస్తక పఠాన్ని పెంచడానికి కృషి చేయాలన్నారు, విద్యార్థులు నిరంతరం చదివించడం ద్వారా వాళ్లలో ప్రశ్నించే స్వభావాన్ని పెంచాలని అన్నారు.విద్యార్థుల పెరుగుతున్న అనేతిక హింసాత్మక ధోరణులు అద్భుతమైన కథల ద్వారా చదివించడం చెప్పడం,ద్వారా విద్యార్థులకు,వాళ్లలో మానవ నైతిక విలువలని,పెంపొందించవచ్చని, పేర్కొన్నారు, అందుకోసం ప్రతి పాఠశాల నిరంతరం పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదివించాలన్నారు,ప్రస్తుతం పాఠశాలలో దాదాపు ఇంగ్లీష్ మీడియం ఉండడం వలన తెలుగు భాష వెనుకబడుతున్నారు గ్రంథాలయాల ద్వారా వారిలో తెలుగు భాష పట్ల ఆసక్తి కలిగించవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శ్రీ నరేందర్ రెడ్డి,దూదియా నాయక్,పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చదివించాలన్నరు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోరీలు వేశారు. రోడ్డు మార్చారు

**నాగారం ఆగస్టు 01 ప్రజా జ్యోతి**

మండలంలోని వర్ధమానుకోట గ్రామం నుంచి నర్సింహులగూడెం వయా తుంగగూడెం వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ ప్రారంభించేలా జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్, అధికారులు చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతులు కోరారు. శుక్రవారం వర్ధమానుకోట గ్రామంలో రహదారిపై ధర్నా, చేసి నిరసన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ రోడ్డు నిర్మాణానికి ప్రధానమంత్రి సడక్ యోజన కింద రూపాయలు 2.27 కోట్లు మంజూరయ్యాయని పనులను కాంట్రాక్టర్ చేపట్టడం లేదన్నారు.



నామమాత్రంగా కాంట్రాక్టర్ మోరీలు వేసి, రోడ్డును గుంతలుగా తవ్వి, పనులు పూర్తి చేయకుండా వదిలేశారు. వర్షాకాలం లో రైతులు వ్యవసాయ పంటపోలలకు వెళ్లాలంటే ప్రతినిత్యం నరకయాత్ర అనుభవిస్తున్నాము ,అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు నిర్మాణం చేయాలని రైతులకు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణం చేయనిపక్షంలో ఉన్నత అధికారుల వద్ద ధర్నాలు , రాస్తారోకోలు, నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోరైతులు కమ్మలమల్లేష్, బండగొర్ల ఎల్లయ్య, పంది సోమ నరసయ్య, గుండ గాని కొమురయ్య,బట్టు సోమేశ్, మహేష్, వెంకటేష్ , మెరుగు సోమేశ్, నవీన్ తదితరులు ఉన్నారు.

# మానవసేవయే.. మాధవసేవ

### ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి

### గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం

### చండూరు మున్సిపల్ కమిషనర్: మల్లేశం



**చండూరు ఆగస్టు 1(ప్రజా జ్యోతి)**

రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 20వ నెల పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం హాజరై వారు మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నిరుపేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లు అని అన్నారు.గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. కోడి శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఆర్థికంగా ఉన్న మరికొంతమంది ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్,పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డుల పంపిణి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ లకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు

### తాసిల్దార్ కమలాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్

**పాలక వీడు, ఆగస్టు 1(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్, బోత్తలపాలెం, అలింగాపురం, రాఘవాపురం గుండ్లపాడు గ్రామాలలో శుక్రవారం నూతనంగా రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులకు తాసిల్దార్ కమలాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మార్కెట్ డైరెక్టర్ అందే రామకృష్ణ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు, ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, రేషన్ కార్డు ఆరోగ్య శ్రీ కార్డ్ గా అనేక ప్రభుత్వ పథకాలకు ఉపయోగ పడుతుందని చెప్పారు లబ్ధిదారులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని హర్షం వ్యక్తం చేశారు, జానపహాడ్ లో జరిగిన కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు కూరపాటి శ్రీనివాసరావు జ్యోతి ఉమా పాల్గొన్నారు. మరియు గ్రామాల ప్రజలు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

**నార్కట్ పల్లి, ఆగస్టు 1( ప్రజా జ్యోతి ):** నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం కొండపాక నీగూడెం గ్రామానికి మేకరాజిరెడ్డి- కల్పన గార్ల కుమారుడు క్రితిక్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక డోకూరు గార్డెన్ లో జరిగిన మొదటి జన్మదిన సందర్భంగా నకిరేకల్ మాజీ సభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేక గోపాల్ రెడ్డి అండ లు, మేక మహేందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, మేక వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యాదిరెడ్డి, సత్తిరెడ్డి, మల్లారెడ్డి, భీష్మ చారి, పరమేష్ యాదవ్, పాల్గొన్నారు.




# ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నాయి పిల్లర్స్ ఫౌండేషన్ కృషి

**మిర్యాలగూడ.ఆగస్టు 01,(ప్రజాజ్యోతి):**

ప్రతిభావంతులైన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఉన్నత విద్య కై ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు నిర్వహిస్తున్నాం అని నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగవెల్లి ఉపేందర్ అన్నారు.శుక్రవారం పట్టణంలో నాయీ ప్రతిభా పురస్కార గ్రహీతల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఏడాది పదో తరగతి, ఎంసెట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన నాయీ బ్రాహ్మణ విద్యార్థి భవాని కి రూ. 5 వేల నగదు అందించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నేరేడు కొమ్ము మీనా, చిత్తలూరు స్వేత లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలగడప గిరిధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షులు ఎలుగుబెల్లి కృష్ణమూర్తి, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయంచు నర్సింహా, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సైదులు,కేతెపెల్లి యాదగిరి,గోలి యాదగిరి, నాగవెల్లి యాదగిరి. హనుమంతు,కద్దాల వెంకట్, రమేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

